# ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 073 ఆదివారం 27-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## నెక్కొండలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నేడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఈరోజు స్థానిక నెక్కొండ హై స్కూల్ సెంటర్ లో వారి విగ్రహానికి రజక కులస్తులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి విగ్రహ దాత చల్ల రగోతం రెడ్డి స్టీల్ రీలింగ్ ధాత తాటిపెల్లి శివ కుమార్, రజక కుల పెద్ద మనుషులు రామారపు వీరస్వామి, రామారపు లక్ష్మీ నారాయణ, రజక కులస్తులు రామారపు భద్రయ్య, రామారపు శిరీష రాము, బొడ్డుపెల్లిరాజు , రామారపు విజయ్, పొట్లపల్లి వీరస్వామి, రామారపు రఘు, బండి రామస్వామి, బొడ్డుపెల్లి శ్రీశైలం, పొట్లపల్లి సురేష్, పైండ్ల వీరయ్య, బండి నరేష్, గాద భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ..

### భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించా లని ఆకాంక్షించిన.. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మత్యాస్ రెడ్డి.. డైరెక్టర్ సునీత రెడ్డి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు అండర్-8, అండర్-10, అండర్-12, అండర్-14, అండర్-18 మరియు అండ ర్-20 బాలబాలికల విభాగాల్లో 22-09-2026న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడి యంలో నిర్వహించబడ్డాయి.ఈ పోటీలలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ సెకండరీ స్కూల్, హనుమకొండ నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. మిర్జా మహమ్మద్ బేగ్.. ఇంటర్మీడియట్ (సీబీఎస్ఈ ం2), 12వ తరగతి, కాలేజ్ హెడ్ బాయ్ అయిన మిర్జా మహ మ్మద్ బేగ్ అండర్-18 బాలుర 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని తృతీయ స్థానాన్ని సాధించి, పతకాన్ని మరియు మెరిట్ సర్టిఫికెట్‌ను పొందారు. అలాగే షాట్‌పుట్ విభాగంలో కూడా పాల్గొని అర్హత సాధిం చారు.సుల్తాన్ ఖొబైబ్ అహ్మ ద్..సుల్తాన్ ఖొబైబ్ అహ్మద్ 100 మీటర్ల పరుగు పందెం మరియు షాట్‌పుట్ విభాగాల్లో పాల్గొని అర్హత సాధించారు.

విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల లో ప్రతిభ కనబరిచి పతకాలు మరియు మెరిట్ సర్టిఫికెట్లు సాధించినందుకు ప్రిన్సిపాల్ డా. జి. మాథ్యూస్ రెడ్డి, డైరెక్టర్ డా. జి. సునీతా రెడ్డి, పి టిలు రమేష్, కుమార్ స్వామి సాగర్, కరుణాకర్, ఎన్సిసి మాజీ ఏ ఎన్ ఓ జి. ప్రేమ్ చంద్ర శేఖర్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందిం చారు.విద్యార్థులు భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో నగరానికి మహర్దశ..

### అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాయిని





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తయిన తర్వాతే కొత్త రోడ్ల నిర్మాణ పనులను చేపడతామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం 59వ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో రూ.1.05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ నగరానికి సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొస్తు న్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. ప్రస్తు తం రోడ్లు నిర్మించి, కొద్ది నెలలకే డ్రైనేజీ పైప్‌లైన్ల కోసం వాటిని తిరిగి తవ్వాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. నగరంలో ఉన్న పాత పైప్‌లైన్ల స్థానంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.నగరాన్ని దీర్ఘకాలి కంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టును చేపడు తోందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్త యిన తర్వాత రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.రోడ్డు పనులు పెండింగ్‌లో ఉన్న ప్రాంతాలను గుర్తించండి.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాక అన్ని రోడ్లను ఒకేసారి నాణ్యత తో అభివృద్ధి చేద్దాం. వేసిన రోడ్లనే మళ్లీ తవ్వాల్సిన పరిస్థితి రాకుండా ప్రజలు కొంతకాలం ఓపిక పట్టాలి. నగర భవిష్యత్ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలి అని ఎమ్మెల్యే నాయిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు దీపక్ రెడ్డి, ఎక్సైజ్ కాలనీకి చెందిన పుల్లూరి సుధాకర్, ఎక్సైజ్ కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, భాను, కాంగ్రెస్ నేతలు తెల్ల కిషోర్, నేహాల్, శ్రీనివాసరావు స్థానిక నాయకులు, డివిజన్ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి..

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు







**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే సీఈసి పదవి నుండి తొలగిం చాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. శని వారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో,ధర్నాలో ఉత్సా హంగా పాల్గొన్నారు. అనంత రం అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక పెద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ప్రధాన వక్తగా మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని, ?ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.?అక్రమంగా తొలగించిన ఓటర్లందరి పేర్లను వెంటనే పునరుద్ధరించాలని, ప్రజాస్వా మ్యాన్ని పరి రక్షించాలని కోరారు.ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓట్లను తొలగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.సీఈసిని పదవి నుండి తొలగించే వరకు ఉద్యమిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమ కొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కర్రె లక్ష్మణ్, జక్కు రాజు గౌడ్, నకీర్త ఓదెలు, వేల్పుల సారంగ పాణి, కామెర వెంకట రమణ, గుంటి రాజేందర్, మాలోతు శంకర్ నాయక్, రాసమల్ల దీనా, కొట్టె వెంకటేశ్, మాలోతు మంగ, నోముల కిషోర్, గోకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాపల్-టు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి: రామన్ కాలనీ సెక్టార్ పరిధిలోని యాపల్-టు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల సంరక్షణ, ఆరోగ్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని వారు సూచించారు. అందుబాటులో ఉ ండే తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను అధికంగా తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. చిన్నారులకు సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనితల్లిదండ్రులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడి టీచర్లు పి. రజిత, ఎం.రాజేశ్వరి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి: మందమర్రి రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు గుడి కందుల రమేష్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, తెగువ ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన పౌరుషం, ధైర్యం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని కొనియాడారు.

అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత బస్టాండ్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనుకయ్య గౌడ్, రజక సంఘం నాయకులు రాంచందర్,చందర్, పాపయ్య, హన్మంతు, తదితరులు,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి..

### టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్

**ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రి యలో ఏకపక్షంగా వ్యవహ రించిన కేంద్ర ప్రధాన ఎన్ని కల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను పదవీ బాధ్యతల నుంచి వెంటనే తొలగించాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కుట్రపూరితంగా జ్ఞానేష్ కుమార్ ను సీఈసీగా నియమించిందనీ, గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ), ఇతర సభ్యులతో కూడిన కమిటీ ఎంపిక చేసే సంప్ర దాయం ఉండేదనీ, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇద్దరూ ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి సీఈసీని నియమించా రని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ ' సర్ ' పేరుతో దేశంలో 13 కోట్ల ఓట్లను కుట్రపూరితంగా తొలగిం చారనీ, ఓటర్ల జాబితా




ప్రత్యేక సమగ్ర సవరణలో ఓటర్ల పేర్లు తొలగింపుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు.

## రంగసాయిపేటలో ఐలమ్మ జయంతి..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

రంగశాయిపేట 42వ డివిజన్ లో గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద రజక సంఘ నాయకులు ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ యోధురాలికి ఘనంగా నివాళులర్పించిన బక్కి రంజిత్ ఈ సందర్భం గ బక్కి రంజిత్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన పై, రజాకార్ల రాక్షసత్వం పై, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ గారు భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని




గుర్తుచేసుకోవడంజరిగింది అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో నల్లతీగల రాజయ్య కత్తెరపెల్లి వేణు మునుకుంట్ల యాకయ్య పొన్నం వెంకటేష్ మునుకుంట్ల రాజు ఇందిరమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

# భదిర పిల్లలకు ఉచిత వైద్య శిబిరం..

## దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవ.. డాక్టర్ అనిత రెడ్డి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

భదిర దినోత్సవం పురస్కరిం చుకుని వినికిడి లోపం కలిగిన పిల్లలకు కాజీపేట లోని టి. టి. డి భదిరుల ఆశ్రమ పాఠశాల పిల్లలకు వరంగల్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జిల్లా ఆరోగ్య శాఖ మరియు మెడిక వర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబిక, డి. ఎల్. ఎస్. ఏ సెక్రటరీ పూజ, సీని యర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసి మెడికల్ క్యాంప్ ప్రారంభించారు పిల్లలతో మాట్లాడి వారికి అన్ని వేలల అండగా మేమున్నాం మీతో అని భరోసాను అందించారు, దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని అన్నారు, దివ్యాం గుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం అందించే సేవలను వినియోగించు కోవాలని, ఉచిత న్యాయ సేవ కోసం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ ని సంప్రదించవచ్చని అన్నారు..

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండి వారి హక్కు లను పరిరక్షించి గౌరవించాలని అన్నారు, అనంతరం ఉచిత మందులను అందించారు, ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబిక, డి. ఎల్. ఎస్. ఏ సెక్రటరీ పూజ, సీని యర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ ,కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, వరంగల్ డి. ఎమ్. ఎండ్ హెచ్ ఓ రాజ రెడ్డి , డి. డబ్ల్యు. ఓ రాజమణి, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నర్సమ్మ , కాజీపేట ఎ. సై, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో బిజెపి ఆధ్వర్యంలో స్వర్గీయ పండిత్ దీన దయాలజీ జయంతి వేడుకలు..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో బిజెపిహొ భారతీయ జనతా పార్టీహొఆధ్వర్యంలో శనివారంహొస్వర్గీయ పండిత్ దయాలజీ గారి జయంతి పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారిహొహొఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారుహొహొఅనంతరం వారు మాట్లాడుతూపండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 1916 .1968 భారతీయ రాజకీయాల్లో, సామాజిక చింతనలో అత్యంత ప్రభావవంతమైన తత్వవేత్త పౌరాణిక రాజకీయ ఆలోచనాపరుడు మరియు భారతీయ జనసంఘ్ బీజేపీకి పూర్వరూపం ముఖ్య నాయకుడు. ఆయన ప్రతిపాదించిన వినూత్న సిద్ధాంతాలు నిస్వార్థ దేశసేవ కారణంగా భారతదేశ చరిత్రలో ప్రముఖంగా నిలిచారు ఆయన చేసిన సేవలు దేశం మర్చిపోలేదని అన్నారు ఈ కార్యక్రమంలో తోకల సత్యనారాయణ తోపారపు రాజేందర్హొహొఅంబల్ల జగన్ అచ్చలింగం గజ్జెలిహొహొసుధాకర్ దొంతులచిన్నయ్య మండలోజు మనోహర్ నాంపల్లి ప్రకాష్ ఇల్లెందుల బంగ్లా శ్రీనివాస్ బొమ్మెనహొహొరామస్వామి కుండ్లెపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సంచలన కథనాలు రాస్తున్నందుకే అక్రమ కేసులు... జర్నలిస్టు బసవరాజ్ ఆవేదన..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం రోజు నిజాలను నిర్భయంగా రాస్తున్నందుకు తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ సీనియర్ జర్నలిస్టు బసవరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కక్షపూరితమైనవని, తన గొంతు నొక్కడానికి జరుగుతున్న కుట్ర అని ఆయన ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే గత కొద్ది రోజులుగా స్థానికంగా జరుగుతున్న అవినీతి, అక్రమాలపై బసవరాజ్ వరుస కథనాలు రాస్తున్నారు. దీంతో అధికార యంత్రాంగంలోని కొందరు వ్యక్తులు తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. లేని కేసులను సృష్టించి, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడం నా బాధ్యత. నా కలం ఆపడానికి ఎన్ని కేసులు పెట్టినా భయపడను. న్యాయపరంగా పోరాడతాను" అని బసవరాజ్ స్పష్టం చేశారు. బసవరాజ్ పై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని పలువురు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు ఎమ్మెల్యే భూపతి రెడ్డి (పి ఎ) బహిరంగంగా మీడియా మిత్రులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అతను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి సొంత వాహనంతో ప్రజల కోసం నిత్యం పరితపించే వ్యక్తిని చిత్రహింసలు పెట్టి అక్రమ కేసులతో ఆయనను భయపెట్టడం ఇదంతా చూస్తూ రాజకీయ విశ్లేషకులు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తీవ్రంగా ఖండిస్తున్నారు జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, వెంటనే జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో కోరారు. ఈ ఘటనపై సర్వత్రా ఆందోళన వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో మోహన్ (సి పి ఎం ఎల్ ), పార్టీ రూరల్ ఇన్చార్జ్ గడ్డం గంగ మోహన్, భాస్కర్, అనిల్, రమేష్, శ్రీనివాస్, వాజీద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డివిజన్ కమిటీల పునర్నిర్మాణం..

## డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,డిసిసి అధ్యక్షులు సూచన మేరకు గతంలో రద్దయిన డివిజన్ కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా వర్ధన్నపేట నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు సూచన మేరకు44, 45, 46 డివిజన్ల అధ్యక్షులు జక్కుల సదా నందం, కర్ర హరీష్ రెడ్డి, వస్కుల శ్రీనివాస్ ల ఆధ్వ ర్యంలో భట్టుపల్లిలోని ఏ జి ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయి లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం గా ఈ కమిటీల భర్తీ జరుగు తోందని తెలిపారు. ప్రతి డివిజన్‌లోని కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, మరియు యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములై డివిజన్ కమిటీల నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 44, 45, 46, మరియు 64వ డివిజన్ల కమిటీల భర్తీ కోసం 45 వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించ బడిన డివిజన్ ఇంచార్జ్ లు కోయ్యాడ శ్రీనివాస్, శనిగరపు వీరేశలింగం, పాలెం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో.. ఈ పునర్ని ర్మాణ ప్రక్రియ క్రమశిక్షణతో, సమయపాలనతో జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులతో పాటు ఎస్సీ సెల్ ఛైర్మన్ అరూరి సాంబయ్య, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు తీవ్ర అనారోగ్యం..

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..

**ఎస్వీ రమణ ప్రత్యక్ష సాక్షి జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో నివసిస్తున్నటువంటి సీనియర్ జర్నలిస్ట్ గాజుల నాగరాజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 3సార్లు జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేశారు.. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యానికి గురి అయినారు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి జగిత్యాల చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ చేర్పించారు జర్నలిస్ట్ కోసం ఉమ్మడి జిల్లా మొన్నటి వరకు జర్నలిస్ట్ ల బస్ పాస్... రినివెల్ స్టాంపింగ్... రైల్వే పాస్ తను స్వయంగా తీసుకెళ్లి రెనివెల్ చేయించి జర్నలిస్ట్ ల ఇంటికీ వెళ్ళి స్వయంగా అందించేవారు

ప్రస్తుతం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందిని జగిత్యాల ప్రెస్ క్లబ్ నుండి కొంత డబ్బు ఆర్థిక సాయం చేసిన హాస్పిటల్ ఖర్చులకు సరిపోవడం లేదు. తన భార్య ఇద్దరు ఆడపిల్లలు ఎవరిని సహాయం కొరకు అడగలేని దీన పరిస్థితి లో ఉన్నారు. దయచేసి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాలోని మిత్రులకు తమకు తోచినంత ఉడత భక్తిగా ఆర్థిక సహాయం చేసి తమ తోటి



జర్నలిస్ట్ మిత్రుడు గాజుల నాగరాజు కుటుంబానికి అండగా నిలవాలని అందరు కోరుకుంటున్నారు

# సామాజిక సేవతో కూడిన పుట్టినరోజు వేడుకలు ఆదర్శనీయం

## మంథని సీఐ బుద్దే స్వామి అభినందనలు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

పుట్టినరోజు వేడుకలను కేక్ కటింగ్‌లు, ఆర్భాటాలకు పరిమితం చేయకుండా నిరుపేదలకు అండగా నిలిచేలా నిర్వహించడం అభినందనీయమని మంథని సీఐ బుద్దే స్వామి అన్నారు. మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన తాటి విజయ్ కుమార స్వామి--నిహారిక దంపతులు తమ కుమారుడు తాటి సాయివర్ధన్ (టిల్లు) పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తాటి సాయివర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన ఐదు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను మంథని పోలీస్ స్టేషన్ ఆవరణలో పంపిణీ చేశారు. మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ తమ చేతుల మీదుగా లబ్ధిదారులకు నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందుతుందని పేర్కొన్నారు. సాయివర్ధన్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయివర్ధన్ తండ్రి తాటి విజయ్ కుమార స్వామి మాట్లాడుతూ.. తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు సహాయం చేయడం ద్వారా లభించే తృప్తి ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత మేర



పేదలకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.

**సామాజిక సేవలో ముందుండే విజయ్ కుమార స్వామి**

తాటి విజయ్ కుమార స్వామి మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యువతకు, సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించే విధంగా వివిధ రకాల సామాజిక అవగాహన రీల్స్ రూపొందిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. సామాజిక ప్రయోజనంతో కూడిన ఆయన రీల్స్‌కు పలువురు అభిమానులు, యువత నుంచి అభినందనలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో తన కుమారుడి పుట్టినరోజును కూడా సేవా కార్యక్రమంగా నిర్వహించడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో యువకులు, పోలీసు సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొని సాయివర్ధన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన తాటి విజయ్ కుమార స్వామి--నిహారిక దంపతులను అభినందించారు.

# తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి

## సంతోష్ కనిపిస్తే సమాచారం ఇవ్వండి : ముత్తారం ఎస్ఐ రవికుమార్



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల సంతోష్ (37), తండ్రి సత్తయ్య కొంతకాలంగా కనిపించకుండా పోయినట్లు ముత్తారం పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సంతోష్ మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

సంతోష్‌ను ఎవరైనా చూసినా, ఆయన ఎక్కడ ఉన్నారనే సమాచారం తెలిసినా వెంటనే ముత్తారం ఎస్ఐ 8712656531 లేదా 9866789884 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సంతోష్ ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి అందజేస్తామని పోలీసులు తెలిపారు. సంతోష్ వివరాలను విస్తృతంగా ప్రచారం చేసి, ఆయనను సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# ది విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇనుగుర్తి మునిందర్..

**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్**

ది అఖిల భారతీయ విశ్వ కర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాలే జగన్నాథ చారి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు బొందు కూరి శ్రీనివాస్ చారి కరీం నగర్ జిల్లా గోపాలరావు పేటకు చెందిన ఇనుగుర్తి మునిందర్ ని, ది విశ్వ కర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శనివారం నియామక పత్రం అందజేశారు. ఇనుగుర్తి మునిందర్ మాట్లాడుతూ ఈ ప్రధాన కార్యదర్శి నియమించిన అవకాశం కల్పించిన శ్రీ బొందుకూరి శ్రీనివాస్ చారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సంఘము ఐక్యతకు, బలోపేతానికి కృషి చేస్తానని నియమ నిబంధనలు పాటిస్తానని నాకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాచారికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య కి రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షులు పట్నాల శ్రీమతి సావిత్రి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మంచిర్యాల్ బ్రహ్మన్న చారికి సిరిసిల్ల జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ సిరి గాద అశోక్ చారి కి ఆదిలా బాద్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ కి, మంచి ర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ లో గల బిజోన్ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కొరకు పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె చేసిన పోరాట ఆశయాలను కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి చైర్ పర్సన్ సంధ్యారాణి రాజ రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,సిఐటియు నాయకులు వెంకటస్వామి కౌన్సిలర్లు రజక సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు







# ఎరుపు రంగు ముల్లంగిని మీరు ఎప్పుడైనా తిన్నారా..?

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

మనకు లభించే అన్ని రకాల కూరగాయల్లోనూ వివిధ వెరైటీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ముల్లంగిలోనూ పలు రకాలు ఉంటాయి. మనకు ఎక్కువగా తెలుపు, ఎరుపు రంగులో ఉండే ముల్లంగి లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగినే తింటారు. కానీ ఎరుపు రంగు ముల్లంగి వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఈ ముల్లంగిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఎరుపు రంగులో ఉంటాయి. కనుక ఈ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. కనుకనే అవి ఆ రంగులో మనకు దర్శనమిస్తాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠంగా మారుస్తుంది. విటమిన్ సి వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే విటమిన్ సి సహాయంతో శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి శాతం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి వల్ల దీన్ని తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మెటబాలిజం మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎరుపు రంగు ముల్లంగి కిడ్నీలు, లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయా అవయవాలు డిటాక్స్ అవుతాయి. వాటిల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో లివర్, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా, సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఎరుపు రంగు ముల్లంగిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఎరుపు రంగు ముల్లంగిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని నేరుగా లేదా ఉడకబెట్టి ఎలా తిన్నా సరే లాభాలు కలుగుతాయి.

# ఆదుకునే అత్యవసర నిధి!




డబ్బు అవసరం.. ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియదు. వచ్చిన జీతం.. తిండి, ఇంటి కిరాయి, పిల్లల ఖర్చులకే సరిపోతుంది. ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలన్నీ.. ఈఎంఐల చుట్టే తిరుగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో అనుకోని సంఘటన ఎదురైతే 'అప్పు' తప్ప మరే దారీ కనిపించదు. ఆ అప్పు పుట్టాలన్నా.. నానా తిప్పలు పడాల్సిందే! అందుకే.. ప్రతి కుటుంబం తమ ఆదాయం నుంచే అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్)ను ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే.. అనుకోని సమస్య ఎదురైనా, ధైర్యంగా బయటపడొచ్చు.

లక్ష్యం పెట్టుకోవాలి : అత్యవసర నిధి కోసం ఎంత డబ్బు కావాలో ముందే లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే ఎన్ని నెలల్లో దాన్ని సమకూర్చుకోవాలో కూడా ముందే నిర్ణయించుకోవాలి.

బ్యాంకు అకౌంట్ : ఈ అత్యవసర నిధి కోసమే ప్రత్యేకంగా ఒక బ్యాంకు అకౌంట్ తెరవాలి. ఆ అకౌంట్‌ను పేమెంట్ యాప్స్‌తో లింక్ చేయకూడదు. ఎందుకంటే.. ఆ అకౌంట్‌ను తరచూ చెక్ చేస్తుంటే, డబ్బులు విత్ డ్రా చేయాలనిపించే అవకాశం ఉంటుంది.

ఆటోమేటిక్ ట్రాన్స్‌ఫర్స్ : సాలరీ అకౌంట్ నుంచి అత్యవసర నిధికి చెందిన అకౌంట్లోకి నెలనెలా ఆటోమేటిక్‌గా డబ్బు వెళ్లేలా ఏర్పాటుచేసుకోవాలి. అప్పుడు ప్రతినెలా గుర్తు పెట్టుకుని.. అకౌంట్లో డబ్బు వేయాల్సిన పని ఉండదు.

తెలివైన వాడకం: అనుకున్నంత అత్యవసర నిధి జమయ్యాక.. ప్రతి చిన్న విషయానికీ దానిని ఖర్చు చేయకూడదు. వైద్యపరమైన సమస్యలు, ఉద్యోగసమస్యలు ఉన్నప్పుడు మాత్రమేఉపయోగించాలి. అంతేతప్ప.నెలనెలా వచ్చే ఖర్చుకోసం వీటినిఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదు.



### ఈ పండ్లు మీకు బయట ఎక్కడ కనిపించినా సరే విడిచి పెట్టకుండా

# తెచ్చుకుని తినండి..

పండ్లంటే చాలా వరకు తియ్యగానే ఉంటాయి. అవి తియ్యగా ఉంటాయి కాబట్టే వాటిని తినేందుకు ఎంతో మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు అంత తియ్యగా లేకున్నప్పటికీ పోషకాలను మాత్రం అధికంగా అందిస్తాయి. అలాంటి పండ్లలో బేరి పండ్లు కూడా ఒకటి. వీటినే ఆంగ్లంలో పియర్ పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బేరి పండ్లు లేత ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటాయి. లోపల తెల్లని గుజ్జు ఉంటుంది. ఇది అంత తియ్యగా ఉండదు. కానీ బోలెడు లాభాలను మాత్రం అందిస్తుంది. ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..:** పియర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తింటే సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు పియర్ పండ్లను తరచూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ సమస్యకు..:** పియర్ పండ్లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. పియర్ పండ్లు కాస్త తియ్యగానే ఉంటాయి. అయినప్పటికీ ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. అందవల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**చర్మ సంరక్షణకు..:** పియర్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీని వల్ల చర్మానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. చర్మం తన సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి తేమగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. పియర్ పండ్లను కొందరు తొక్క తీసి తింటారు. కానీఈ పండ్లను తొక్కతో సహా తినాల్సి ఉంటుంది. పియర్ పండ్ల తొక్కలోనూ అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ పండ్లను తొక్కతో తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా పియర్ పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# క్షేమంగా వెళ్లిరండి..!

**వానాకాలం ప్రయాణాలు.. కొందరికి ఉత్సాహాన్ని అందిస్తాయి. మరికొందరిని అనారోగ్యాల బారిన పడేస్తాయి. మరీ ముఖ్యంగా.. గర్భిణులను మరింత ఇబ్బంది పెడుతాయి. ఈ సమయంలో వాళ్లు అత్యంత జాగ్రత్తగా మెలగాలని గైనకాలజిస్టులు సూచిస్తున్నారు. ప్రయాణాలు సాఫీగా సాగాలంటే.. కింది జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.**



డాక్టర్ సలహా మేరకు: గర్భిణులు ప్రయాణాలు చేసేముందు గైనకాలజిస్టును కలవడం తప్పనిసరి. మొదటి, చివరి త్రైమాసికంలో ప్రయాణాలను విరమించుకోవడమే ఉత్తమం. గర్భధారణ సమస్యలు ఉన్నప్పుడు ప్రయాణాలు రద్దు చేసుకోవాలి. గర్భిణులు ఎక్కడికి వెళ్లినా మెడికల్ రిపోర్టులు, అత్యవసర ఫోన్ నంబర్లను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలి.

సరైన రవాణా: వానాకాలంలో రైళ్లు, బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందికరం. విమానంలో ప్రయాణించేటప్పుడు ఎయిర్‌లైన్స్ నిబంధనలను తప్పకుండా తెలుసుకోవాలి. గర్భం దాల్చిన 36 వారాల తరువాత విమానంలో ప్రయాణించకపోవడమే మంచిది. సొంత వాహనాల్లో వెళ్లడమే సురక్షితం.

ముందే తెలుసుకోండి: ప్రయాణాలకు సిద్ధమయ్యే ముందే.. వాతావరణ పరిస్థితులను తెలుసుకోండి. వెదర్ యాప్స్, వెబ్‌సైట్లను పరిశీలించండి. భారీ వర్ష సూచనలు ఉన్నప్పుడు ప్రయాణం వాయిదా వేసుకోవడమే మంచిది.


సౌకర్యంగా ఉండండి: వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల.. ప్రయాణాల్లో సౌకర్యవంతంగా ఉంటుంది. వాటర్‌ప్రూఫ్ జాకెట్లు, గొడుగు కూడా వెంట ఉంచుకోవాలి. తడిగా ఉన్న చోట జారి కిందపడిపోకుండా.. యాంటి స్లిప్ చెప్పులు వాడండి.

శుభ్రత పాటించాల్సిందే: వానాకాలంలో ఎక్కువగా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, జీర్ణ సంబంధ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, పరిశుభ్రత తప్పకుండాపాటించాలి. చేతులుశుభ్రం చేసుకోవడానికి శానిటైజర్లు, టవల్స్, టిష్యూలు, టాయిలెట్ సీట్ డిస్ ఇన్‌ఫెక్టెంట్ స్ప్రే వెంట ఉంచుకోండి. పబ్లిక్ టాయిలెట్లకు వీలైనంత దూరంగా ఉండండి.

సమతుల ఆహారం: వానాకాలంలో బయటి ఆహారం తినకపోవడం మంచిది. ముందుగానే కోసిపెట్టుకున్న పండ్లు, సలాడ్లు, మూతలేకుండా ఉంచిన ఆహారం తినడం మంచిది కాదు. నూనె, మసాలాలు, ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తింటే.. లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఛాతీలో మంట, అజీర్ణం వంటివి ఇబ్బంది పెడతాయి. పరిశుభ్రమైన వాతావరణంలో చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోండి.

# అందం కోసం.. అవి వాడొద్దు

ఆడవాళ్లు అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అందునా.. ముఖ వర్చస్సుకు మెరుగులు దిద్దుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఇందుకోసం నానా రకాల సౌందర్య ఉత్పత్తులను ఆశ్రయిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్లకు క్యూ కడితే.. మరికొందరు ఇంటి చిట్కాలతోనే సరిపెట్టుకుంటారు. అయితే, కొన్ని సందర్భాల్లో తెలిసీతెలియకుండానే చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. ఏది పడితే అది ఇష్టారాజ్యంగా వాడేస్తుంటారు. అలా అందాన్ని చేతులారా పాడు చేసుకుంటారు. అలా కావొద్దంటే.. కొన్నిటిని పక్కన పెట్టేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



వ్యాక్స్‌తో జాగ్రత్త!: ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది 'వ్యాక్స్'ను ఆశ్రయిస్తారు. అయితే, సరైనదాన్ని ఎంచుకోవడంలో పొరపాటు పడుతుంటారు. మహిళల చర్మతత్వాన్ని బట్టి 'వ్యాక్స్'ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సున్నిత చర్మం ఉండేవారు.. కఠినమైన వ్యాక్స్‌ను వాడటం వల్ల ముఖ వర్చస్సు దెబ్బతింటుంది. ముఖంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ వేసుకునే ముందు.. ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవాలని చెబుతున్నారు.

నిమ్మ.. అలా వద్దు!: ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలోనూ 'నిమ్మ పండు' ముందుంటుంది. అయితే, చాలామంది దీనిని నేరుగా ముఖంపైనే అప్లయి చేస్తుంటారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం. నిమ్మకాయలో ఉండే అధిక ఆమ్లత్వం.. చర్మానికి హాని కలిగిస్తుంది. ముఖం ఎర్రబడటం, చికాకు, దురద లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందులోనూ సున్నితమైన చర్మం, మొటిమలు ఎక్కువగా ఉన్నవాళ్లు.. నిమ్మకాయను నేరుగా వాడటం ఏమాత్రం మంచిది కాదు. దానికి బదులుగా తేనె, చక్కెర, నీటితో కలిపి నిమ్మకాయను చాలా తక్కువ మొత్తంలో వాడాలి. నిమ్మకు బదులుగా బంగాళాదుంప, టమాటా వంటివి ఎంచుకుంటే మరీ మంచిది.


అది బాడీ కోసమే..: చర్మానికి తేమను అందించే 'బాడీ లోషన్'ను.. చాలా మంది ముఖానికి వాడుతుంటారు. దీనివల్ల ముఖం జిడ్డుగా మారుతుంది. బాడీ లోషన్‌లోని జిడ్డుదనం.. ముఖ చర్మ రంధ్రాల్లోకి చేరి మొటిమలు రావడానికి కారణం అవుతుంది. బాడీ లోషన్‌లో వాడే రసాయనాలతో చర్మంపై అలర్జీలు వస్తాయి. కాబట్టి, బాడీ లోషన్‌ను కాళ్లు, చేతులు ఇతర శరీర భాగాలకు మాత్రమే అప్లయి చేసుకోవాలి. ముఖం కోసం.. ఫేషియల్ బ్యూటీ ఉత్పత్తులనే ఎంచుకోవాలి.

# స్నానాల గదే.. స్పా!



ఇంటి అలంకరణ అంటే ఫర్నిచర్, గృహాలంకారాలు, గృహోపకరణాలే కాదు.. బాత్రూమ్ అలంకారం కూడా! ఇంటి నిర్మాణంలో ఓ మూలన స్నానాల గదిని కట్టేస్తున్నారు. దాని అలంకరణ గురించి పెద్దగా పట్టింపు కూడా ఉండట్లేదు. కానీ, బాత్రూమ్ అలంకరణపై దృష్టిపెడితే 'స్పా' అంత అందంగా మార్చుకోవచ్చు. గోడలకు అందమైన డిజైన్లు, మూలల్లో, షెల్ఫ్‌ల్లో ఇండోర్ ప్లాంట్స్ పెంచుకుంటే.. స్నానాల గది ఆహ్లాదకరంగా మారిపోతుంది. బాత్రూమ్‌లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఈ తేమ వల్ల వెంటిలేటర్లు, డోర్లు, టైల్స్, ట్యాప్‌లపై ఫంగస్, బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. వీటి వల్ల దుర్వాసన వస్తుంది. ఈ సమస్యలు రాకుండా కొన్నిరకాల మొక్కలు పెంచుకుంటే.. తేమ నియంత్రణలో ఉంటుంది. గదిలోనూ సువాసన వ్యాపిస్తుంది. గాలిలో ఉండే తేమను గ్రహించి పెరిగేందుకు ఆర్కిడ్స్ అనువైనవి. వీటికి తక్కువ బరువు ఉండే పూలు పూస్తాయి. వెంటిలేటర్లు, షెల్ఫ్‌లో వీటిని సులభంగా పెంచుకోవచ్చు. బోస్టన్ ఫెర్న్‌ని ఎంచుకుంటే ఎక్కువ తేమను గ్రహిస్తాయి. తక్కువ వెలుతురు ఉండేచోట స్నేక్ ప్లాంట్ బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీలు.. గాలిలో ఉండే కాలుష్యాన్ని ఎక్కువ మొత్తంలో గ్రహిస్తాయి. పెద్ద ఆకులతో ఆకర్షనీయంగా ఉంటాయి. తక్కువ వెలుతురులోనూ సులభంగా పెరుగుతాయి. బాత్రూమ్‌లో ఎక్కువ తేమను గ్రహిస్తాయి.

# మునగతో జుట్టుకు మేలు!




భారతీయ సూపర్ ఫుడ్‌లలో మునగది ప్రత్యేక స్థానం. మునగాకుతో పప్పు, కాయలతో సాంబార్, కూరలు పసందుగా వండుకుంటారు. రుచిలో తనకు సాటి లేదనిపించే మునగ ఆరోగ్యాన్ని అందించడంలోనూ మేటి అనిపించుకుంది. మన జుట్టు పెరుగుదలకు మునగ ఔషధంలా పనిచేస్తుంది. మునగాకును పొడిగా గానీ, కషాయంగా గానీతీసుకుంటే.. జుట్టుకు పోషకాలు పుష్కలంగా అందుతాయి. జుట్టు పెరుగుదలకు మునగలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్ ఎంతగానో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఉదయం తాగే వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ మునగ పొడిని జోడించండి. మరింత హైడ్రేటింగ్‌గా కావాలంటే మునగ రసాన్ని ఎంచుకోవడం ఉత్తమం. దీనిని తాజా మునగ ఆకులతో చేసుకోవచ్చు. అందులో కాస్త తేనె, ఉసిరి రసం కలుపుకొని తాగితే టేస్టీగా ఉంటుంది. మునగాకు జ్యూస్ యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగిఉంటుంది. దీన్నితాగడం వల్ల శరీరంలోని ట్యాక్సిన్లు తొలగిపోతాయి. ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు జుట్టు పెరుగుదలలో కూడా మెరుగైన ఫలితాలనిస్తుంది.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు..

**శ్రీహరి ప్రత్యక్షసాక్షి వేములవాడ**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని వేములవాడ పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు,చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. నాటి సామాజిక పరిస్థితుల్లో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె



ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చాకలి ఐలమ్మకు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు..


**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆమె విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్‌లి మరియు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి దొగ్గలి శ్రీధర్ యువజన సంఘం అధ్యక్షులుమాదాసు సంజీవ్, బియ్యని తిరుపతి ముదిరాజ్‌లి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొని యాడారు. తెలంగాణ చరిత్రలో ఆమె



పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాల నాయకులు ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం..



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీర వనిత మన చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మ గౌరవం, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

తన భూమి కోసం మాత్రమే కాకుండా, తనలాంటి ఎంతోమంది పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె పోరాడారు, “”అన్యాయం ఎంత పెద్దదైనా, దాని ముందు మన ధైర్యం మరింత పెద్దదిగా ఉండాలి”” అనే స్ఫూర్తిని తన జీవితంతో చూపించారని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడి, అనచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహానీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేటలో సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా చెక్కుల పంపిణీ..


**శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ**


కోనరావుపేట మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి కళ్యాణలక్ష్మి-షాదీ ముబా రక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని అర్హులైన లబ్ధి దారులకు చెక్కులు అందజేశారు. అనారోగ్య సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందు తున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోంద న్నారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,62,500 విలువైన చెక్కులను అందజేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి సంక్షేమ పథకాలు పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు



భరోసా కల్పిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాలుక సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ రెడ్డి, కుమ్మరి దేవదాస్, జోరేగా వెంకటేశం కుమ్మరి తిరుపతి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి అర్పించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి..





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను హనుమ కొండ జిల్లాలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి, హక్కుల సాధనకు చాకలి ఐలమ్మ చూపిన చొరవ, ధైర్యం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. బహుజనుల హక్కుల కోసం, భూమి కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ రజక సంఘాల ముఖ్య నాయకులు పాల్గొని వీరనారి ఐలమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు.

# వియత్నాం విద్యా పర్యటనకు ఎంపికైన భారత్‌రెడ్డి సార్‌కి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం..



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

వియత్నాం విద్యా పర్యటనకు ఎంపికైన మంథని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గీట్ల భారత్‌రెడ్డిని మంథనిలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారత్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విద్యారంగంలో విశేష సేవలందిస్తూ విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే ందుకు ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

మంథని ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపిక కావడం గర్వకారణమని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలోనూ భారత్‌రెడ్డికి స్థానం లభించిందని గుర్తుచేశారు. వియత్నాం పర్యటన ద్వారా అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన విధానాలను పరిశీలించి, ఆ అనుభవాలను మన విద్యార్థుల బోధనలో ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. భారత్‌రెడ్డికి మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఏల్ కొరి సత్యనారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మందల సత్యనారాయణ రెడ్డి, ట్రెసరర్ మూల శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మురిళిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రు రామదేవి, ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, లంబు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొని భారత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# మంథనిలో చాకలి ఐలమ్మ 131 జయంతి ఘనంగా జరుపుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు..

**టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

మహనీయుల స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహనీయులను కీర్తించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని శనివారం వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు మహనీయుల ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. అనాడే ముందుచూపుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అర్టికల్ 3 పొందుపర్చారని, అంబేద్కర్ అర్టికల్ 3 రాసి ఉండకపోతే తెలంగాణ వచ్చేది కాదనే విషయాన్ని గమనించిన కేసీఆర్ ప్రపంచంలోనే 125అడుగుల అతిపెద్ద కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారని అన్నారు. మన బావితరాల గురించి వందల ఏండ్ల క్రితమే ఆలోచన చేసి పోరాటాలు చేసిన చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, కొమురంభీంలాంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని చాటుకుంటున్నామని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వారి విగ్రహాలను నెలకొల్పి స్మరించుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు.



అయితే నాటి నుంచి నేటి వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ పాలన నుంచి నేటి రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ పాలన వరకు మహనీయుల చరిత్రను తెలియకుండా చేసి అణిచివేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ప్రజా ప్రతిదులు మాజీ ప్రజాప్రతితులు మాజీ వైస్ ఎంపీపీ గట్టయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ ఉపసర్పంచి పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్ సమ్మయ్య, మాజీ వార్డ్ నెంబర్స్ కొత్త బాలయ్య బడకెల శీను, ఉద్యమకారుడు మంథని విజయకుమార్, మైనార్టీ నాయకులు. ఎస్ కే యాకూబ్, ఇర్ఫాన్ ఆసిఫ్, జావీద్, పట్టణ బిఆర్ఎస్ నాయకులు కనకయ్య, మబ్బు నాగరాజు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో పాఠశాలలో క్రీడా పోటీలు..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో శనివారం పిల్లలకు పెద్దలకు స్థానిక ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ప్రాచీన క్రీడలను గుర్తించు కోవాలనే ఉద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆటల పోటీలు అనంతరం పిల్లలకుహాహాఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్హాహావాసవి క్లబ్ అధ్యక్షులు



కొండూరి రాజేష్ కార్యదర్శి గుండ శివకుమార్ మరియు పాఠశాల హెడ్మాస్టర్ షేక్ తయార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ హనుమకొండ జిల్లా కార్యాల యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యు లు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మాజీ కుడా చైర్మన్, టీజీఏ రాష్ట్ర అధ్యక్షు లు మర్రి యాదవ రెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా నిలబడి పేదలు, బడుగు బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయిం చారని,యాదవ రెడ్డి తెలి పారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం, ఆమె సేవలను స్మరించుకోవడం సమాజం బాధ్యత అని అన్నారు.తెలంగాణ సామాజిక ఉద్యమాల చరిత్రలో చాకలి ఐలమ్మ గారి పేరు ప్రత్యేకంగా నిలుస్తుందని, ఆమె ధైర్యం, పోరాట పటిమ, ఆత్మగౌరవం నేటి తరానికి కూడా స్ఫూర్తి దాయకమని అన్నారు. అణ గారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవా లని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ గారికి ఘన నివాళులర్పించారు.

# అందరి సమిష్టి కృషితోనే సింగిల్ విండో అభివృద్ధి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

అందరి సమిష్టి కృషి తోనే సింగిల్ విండో అభివృద్ధి బాటలో ముందుకు దూసుకు పోతుందని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గౌరవెల్లి మురళీధర్ రావు, పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే 33వ మహాజన సభ సమావేశం జరిగింది..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మానవుల జీవనశైలి మారుతున్న తరుణంలో వ్యవసాయ అధికారులు స్పందించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. చిన్న కల్వల సింగిల్ విండో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఈవో వల్ల కొండ మఠం రమేష్ ను వారు అభినందించారు..

ఈ కార్యక్రమం లో సర్పంచులు ఏరుకొండ స్రవంతి రమేష్, కుమారస్వామి, మేకల పోచాలు యాదవ్, ఉత్తమ కుమారి హాజరై విండో చైర్మన్ గౌరవెల్లి మురళీధర్ రావు, సభ్యులు సాయిలు, శ్యాంసుందర్ రెడ్డి, కుమార్ ,సందీప్, లక్ష్మి, సుధాకర్ రావు, రాజేశ్వరి, ఎల్లయ్య, రాజా గౌడ్, శంకర్, మీనమ్మ, రాజులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో పైడితల్లి, విండో చైర్మన్లు చిలుక సతీష్, రాజేశ్వరరావు, సీఈఓ రమేష్, ఆయా గ్రామాల రైతులు, సంఘ సిబ్బంది , తదితరులున్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com